## విద్యతో పాటు క్రీడలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత




2 లో


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 30 ఆగస్టు, 2025 | పేజీలు : 08




### ముసాయిదా ఓటర్ల జాబితాపై

# అభ్యంతరాలు తెలపాలి

### జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ముసాయిదా ఓటర్ల జాబితాపై వివిధ పార్టీల ప్రతినిధులు అభ్యంతరాలు ఏమైనా ఉంటే తెలపాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో ముసాయిదా ఓటర్ల జాబితాపై అఖిల పక్ష పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ల జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 29,30వ తేదీలలో అందజేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయితి అధికారి స్వరూప, డివిజనల్ పంచాయితి అధికారి వెంకటరెడ్డి, వివిధ పార్టీల నాయకులు భాస్కర్, ప్రశాంత్, రవి, నవీన్‌నాయక్, విజయ భాస్కర్, వెంకట మల్లయ్య, సోమయ్య, అజయ్‌కుమార్, ఆర్టీఏ సభ్యులు అభిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రెస్క్యూ టీం అలర్ట్

### ఎస్‌డిఆర్ఎఫ్, ఎన్‌డిఆర్ఆఫ్ బృందాలు





**ప్రజాపక్షం/నిజాంపేట్:**లోతట్టు ముంపు గ్రామాలైన నస్కల్, రాంపూర్ గ్రామాల్లో 40 మంది ఎస్‌డిఆర్ఎఫ్, ఎన్‌డిఆర్ఆఫ్ బృందాలు గ్రామాల్లో అలర్ట్ గా ఉన్నాయని నిజాంపేట తహసిల్దార్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లా బీబీపేట మండలంలో గల పెద్ద చెరువు కు గండి పడడంతో వరద ఉధృతి అధికమైందని గురువారం రాత్రి ముంపు గ్రామల్లో గల ప్రజలను పాఠశాలలో, రైతు వేదికలో సుమారు 400 మంది గ్రామస్తులకు భోజనాలు కల్పించి సురక్షిత ప్రాంతాల్లో ఉంచడం జరిగిందన్నారు. గ్రామంలో నిరంతరం పర్యవేక్షణ చేయడం జరిగిందన్నారు. గ్రామస్తులకు భరోసా కలిగిస్తూ రాత్రి వేళలో గ్రామంలోనే బసచేయడం జరుగుతుందన్నారు. ప్రజలు భయపడవలసిన అవసరం లేదని రిస్క్ టిమ్స్ ఉన్నాయని భరోసా కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజీరెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ రమ్యశ్రీ, గ్రామ కార్యదర్శి మమత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రీతి, కార్యదర్శి నరసింహారెడ్డి, నర్సింలు రాజలింగం లింగం గౌడ్, పోలీస్ సిబ్బంది, రిస్క్ టిమ్స్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో జలదిగ్బంధం




2 లో

రామాయంపేటకు హైడ్రా సేవలు విస్తరించాలని స్థానికుల డిమాండ్..





### ఎస్‌సి, ఎస్‌టి కేసుల్లో సమస్యల సత్వర పరిష్కారానికి

# చర్యలు చేపడతాం

### హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** జిల్లాస్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు తెలిపిన సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపడతామని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ కలెక్టరేట్‌లోని మినీ తరువాయి 2లో

# విద్యతో పాటు క్రీడలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




**ప్రజాపక్షం/భూపాలపల్లి :**క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి దోహదపడతాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, జాతీయ క్రీడా దినోత్సవ ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి గర్వకారణమైన హాకీ ఆటగాడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని దేశవ్యాప్తంగా జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ప్రభుత్వం విద్యతో పాటు క్రీడలకు సైతం ప్రాధాన్యత కల్పిస్తూ క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేస్తుందని అన్నారు. క్రీడలను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం అన్ని జిల్లా కేంద్రాలలో క్రీడా మైదానాల ఏర్పాటు మొదలు పెట్టడం జరిగిందని అన్నారు. యువత మత్తు పదార్థాలకు ఇతర వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబరచాలని సూచించారు. జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం నిర్మాణానికి 6 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. మండల కేంద్రాలలో కూడా క్రీడా మైదానాల ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. క్రీడాకారులు క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు తద్వారా మన రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అనంతరం క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు అవార్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు, క్రీడాభిమానులకు జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, జిల్లా క్రీడలు, యువజన సర్వీసులు శాఖ అధికారి రఘు, విద్యాశాఖ అధికారి రాజేందర్, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ ఎల్ జైపాల్, క్రీడాకారులు, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు, ఖేలో ఇండియా కోచ్ శ్రీనివాస్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో జలదిగ్బంధం

**ప్రజాపక్షం/రామాయంపేట:** రామాయంపేట పట్టణాన్ని గత మూడు రోజులుగా కురుస్తున్న బారీ వర్షాలు ముంచెత్తాయి. గొలుసుకట్టు కాల్వల ఆక్రమణలు, అక్రమ నిర్మాణాల కారణంగా పట్టణం జలదిగ్బందంలో చిక్కుకుంది. రోడ్లు నదులను తలపిస్తుండగా వందలాది ఇళ్లలోకి వరద నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈపరిస్థితికి ప్రభుత్వ నిబందనలు ఉల్లంఘించి చేపట్టిన అక్రమ నిర్మాణాలే ప్రదాన కారణమని స్పష్టమవుతుంది. అయితే ఆక్రమణలను అడ్డుకోవాల్సిన అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిదులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తున్నాయి. సామాన్య ప్రజలు ఇళ్ల నిర్మాణాల కోసం అన్ని అనుమతులు పొంది నిర్మాణాలు చేపడుతున్న అనేక కొర్రీలు పెట్టే అధికారులు కాల్వలు కబ్జా చేసి వాటిపై నిర్మాణాలు చేస్తున్నా అటువైపు అధికారులు కన్నెత్తి కూడా చూడడంలేదు. ప్రభుత్వ నిబందనల ప్రకారం చెరువుల ఎఫ్‌టిఎల్ ( ఫుల్ ట్యాంకు లెవల్ ) పరిదిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదు. కానీ రామాయంపేటలోని మల్లె చెరువు పరిదిలో ఈ నిబందనలు ఉల్లంఘించి అనేక పెద్ద పెద్ద భవనాలు, అపార్ట్‌మెంట్లు నిర్మించబడ్డాయి. ఆశ్చర్యకర విషయం ఏమిటంటే అప్పటి పంచాయతీ, ఇప్పటి మున్సిపల్ అధికారులు ఈ అక్రమ నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయడం. కాల్వల ముందు కాల్వల పక్కన ఉన్న స్థలాలను కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. పట్టణం జలమయం కావడానికి ప్రదాన కారణం వరద నీటి ప్రవహానికి అడ్డుగా ఉన్న అక్రమ నిర్మాణాలే. కొత్త చెరువు నుండి మల్లె చెరువులోకి అక్కడి నుండి వెంకన్నగారి చెరువు, హన్మచెరువులకు వెళ్లే వరదనీటి కాల్వలపై నిర్మాణాలు వెలువడంతోనే నీటి ప్రవాహం పూర్తిగా నిలిచిపోయింది. దీనివల్ల ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరద నీరు కాలనీలలోకి చేరి ఇండ్లు, రోడ్లు పూర్తిగా మునిగిపోయాయి. ఈ పరిస్థితిపై ప్రశ్నించాల్సిన ప్రతిపక్ష నాయకులు నిశ్శబ్దంగా ఉండడం, అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వహించడం వల్లనే ఈ విపత్కర పరిస్థితి ఏర్పడిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు రాజకీయ నాయకులు కూడా ఈ కబ్జాలకు పాల్పడడంతో వారిని అనుసరించి ఇతరులు కూడా కాల్వలపై నిర్మాణాలు చేపట్టడమే ఇందుకు ప్రదాన కారణం.

**హైడ్రా తరహా చర్యలకు స్థానికుల డిమాండ్:** ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం రామాయంపేటలో హైడ్రా తరహా సంస్థ ఏర్పాటు చేసి తక్షణమే కట్టుకాల్వలపై ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. డ్రైనేజి వ్యవస్థను బలోపేతం చేయకపోతే ఇలాంటి విపత్తులు మళ్లీ సంబవించే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్‌రావులు స్పందించి రామాయంపేటకు హైడ్రా వంటి ఆదునిక వ్యవస్థను తీసుకురావాలని కోరుతున్నారు.

# మేజర్ ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో క్రీడలలో రాణించాలి



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** జాతీయ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ స్ఫూర్తితో క్రీడాకారులు క్రీడలలో రాణించాలని కబడ్డి అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వై కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కుమార్‌గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక క్రీడాకారులతో కలిసి జాతీయ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని ముందుకు తీసుకెళ్లడం నా కర్తవ్యం అన్న ధ్యాన్ చంద్ మాటల స్ఫూర్తితో తెలంగాణ ప్రజాప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కబడ్డి అసోసియేషన్ జిల్లా ఉపాధ్యాక్షుడు కౌడగాని మోహన్‌రావు, సీనియర్ కబడ్డి క్రీడాకారుడు వెంకట్‌రెడ్డి, వాలీబాల్ జాతీయ క్రీడాకారుడు, వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యాదవరెడ్డి, టెన్నికాయిట్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు విజయ్, మాజీ సర్పంచ్ మల్లేష్, మాజీ ఎంపీటీసీ లక్ష్మ య్య గౌడ్, శ్రీను, యాకస్వామి, శ్రీనివాస్ రెడ్డి, సాంబ, మహేందర్ రెడ్డి, హరీష్‌గౌడ్, బాలరాజు, పరుశరామ్, రాజుగౌడ్, శ్రీనివాస్, సందీప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**పెండింగ్‌లో ఉన్న క్రైమ్ కేసులు, విచారణలో ఉన్న కేసుల పురోగతిని ఒక్కొక్కటిగా సమీక్షించి, వాటిని త్వరితగతిన పూర్తి చేసి కోర్టులకు పంపాలని జిల్లా ఎస్పీ కిరణ్ కారే పోలీస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో క్రైమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న నేరాలపై సమగ్ర సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఎస్పీ పెండింగ్‌లో ఉన్న క్రైమ్ కేసులు, విచారణలో ఉన్న కేసుల పురోగతిని ఒక్కొక్కటిగా సమీక్షించి, వాటిని త్వరితగతిన పూర్తి చేసి కోర్టులకు పంపాలని ఆదేశించారు. ప్రజల విశ్వాసం పొందే విధంగా ప్రతి పోలీస్ అధికారి క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహించాలని సూచించారు. మహిళల భద్రత, పిల్లల రక్షణ, అక్రమ రవాణా, మద్యనిషేధం ఉల్లంఘన, సైబర్ నేరాలు, గూండా కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్లు ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నేరగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, నేరాలు జరగకుండా ముందుగానే నివారించే దిశగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అదనంగా, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పహారా బలోపేతం చేయడం, ఇంటెలిజెన్స్ సేకరణ పెంచడం, కొత్తగా వెలుగులోకి వస్తున్న నేర ధోరణులను క్షుణ్ణంగా గమనించి తగిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్‌రాంరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ గ్రామ ఇంచార్జీలు, మండల ముఖ్య నాయకులతో మండల బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథిగా సుందర్ రాంరెడ్డి హాజరై మాట్లాడుతూ వచ్చే స్థానిక ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా అందరు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ ఇంచార్జిలు, యూత్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌సి, ఎస్‌టి కేసుల్లో సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపడతాం

(మొదటి పేజీ తరువాయి)

కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లాలో నమోదైన ఎస్‌సి, ఎస్‌టి కేసుల వివరాలు, తీసుకున్న చర్యలు, పరిహారం తదితర అంశాలపై అధికారులు, కమిటీ సభ్యులతో కలిసి కలెక్టర్ చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి కేసుల్లో బాధితులకు పరిహారం త్వరగా అందించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో సభ్యులు వెల్లడించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా స్థాయి విజిలెన్స్ సమావేశం ప్రతి మూడు నెలలకోసారి నిర్వహిస్తామన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలను ఎజెండాలో పొందుపర్చుతామన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఒ వై.వి. గణేష్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి నిర్మల, సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్ట రవి, ఈవి శ్రీనివాస్ రావు, చుంచు రాజేందర్, సింగారపు రవిప్రసాద్, హరి జవహర్ లాల్, రడపాక పరంజ్యోతి, ఆర్‌డిఒ రాథోడ్ రమేష్, డిఎంహెచ్ఒ డాక్టర్ అప్పయ్య, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి బాల రాజు, ఎసిపిలు, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :**వరంగల్ నగరంలోని 29 డివిజన్ రఘునాథ్ కాలనీ లో షార్ట్ సర్క్యూట్ సంభవించి ఇల్లు పూర్తిగా కాలిపోయింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్ తొందరగా చేరుకొని ఫైర్ సిబ్బందికి, పోలీస్ వారికి తెలపడంతో వారు హుటాహుటున వాటర్ ట్యాంక్‌తో ఫైర్ సిబ్బంది చేరుకొని మంటలు ఆర్పడం జరిగింది. తొందరగా చేరుకోవడంతో ప్రాణ నష్టం జరగలేదు ఇల్లు షార్ట్ సర్క్యూట్ జరిగిన వ్యక్తి తెలకలపల్లి సూరికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు కానీ ఇల్లు సామాన్లు పూర్తిగా కాలిపోయి. ఇబ్బందులో ఉన్న మాకు ప్రభుత్వం తరఫున ఏమైనా సహాయం ఇప్పించవలసిందిగా కోరుచున్నారు.

# సిసి కెమెరాలు ప్రారంభించిన వర్ధన్నపేట ఎసిపి నర్సయ్య

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండల కేంద్రంలోని చౌరస్తాలో ప్రజల భద్రత కోసం ఆధునిక 360 డిగ్రీల సీసీ కెమెరాలను ఏసీపీ నర్సయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతలు ఆర్థిక సహాయం చేయడంతో ఆధునిక సీసీ కెమెరాలు ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. అనంతరం వారిని ఆయన సన్మానించారు.

**పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎసిపి:**దేవరుప్పుల పోలీస్ స్టేషన్‌ను వర్ధన్నపేట ఏసీపీ నరసయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫైల్స్‌ను పరిశీలించారు. అనంతరం వినాయక నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చెక్ డ్యాంను పరిశీలించారు. నిమజ్జనం చేసే స్థలం విద్యుత్ దీపాలతో ఏర్పాటుచేసి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు.పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి, దేవరుప్పుల ఎస్ఐ సృజన్ కుమార్, పోలీసులు పాల్గొన్నారు.

# మహా అన్నదానం

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని ఆర్యసమాజ్‌లో గణపతి నవరాత్రి ఉత్సవంలో భాగంగా దొడ్డిపాటి అనిల్ రజిని (విశ్వం సౌండ్స్ ) దంపతులచే మహా అన్నదాన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో 1500 మందికిపైగా భక్తులు పాల్గొన్నాన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య సమాజ్ వినాయక మండపం నిర్వాహకులు పెండెం శివానంద్, మండ హరీష్, పుల్లూరి శ్రీనివాస్, పుల్లూరి చిన్న రవి, పుల్లూరి స్వామి గౌడ్ తో పాటు భక్తులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/రేగొండ:**రేగొండ మండలం లోని కొడవటంచ గ్రామంలో నూతన గ్రామ నిర్మాణానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మండలం లోని కొడవటంచ గ్రామంలో రూ.20 లక్షల తో నూతన గ్రామ పంచాయితీ భవనం, కోటంచ లక్ష్మి నరింహస్వామి దేవస్థానంలో పలు అభివృద్ధి పనులు భూమి పూజ అనంతరం రంగయ్య పల్లి గ్రామంలో మాండలయ్య గుడి కి రూ.5 లక్షలు, రేణుక ఎల్లమ్మ గుడి ప్రహారి గోడకు రూ.15 లక్ష లతో శంకుస్థాపనలు అదేవిదంగా ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని అన్నారు. కోటంచ దేవాలయాన్ని మరో యాదగిరి పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రజల అభివృద్ధే ప్రభుత్వ అభివృద్ధేనని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, ఎన్ ఎస్ ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, వ్యవసాయ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య,



పిఎ సిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, కోడవటంచ ఆలయ చైర్మన్ ముల్కనూరు బిక్షపతి, కొడవటాంచ ఆలయ కార్యనిర్వాణాధికారి మహేష్, తాసిల్దారు శ్వేతారావు, ఎంపీడీవో వెంకటేశ్వర్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు మేడం ఉమేష్ గౌడ్, పుల్లూరి బాబు రావు, పున్నం రవి, ఎర్రబెల్లి రవీందర్ రావు, మండల నాయకులు మైస బిక్షపతి, కేసిరెడ్డి ప్రతాపరెడ్డి, మేకల బిక్షపతి, గంగుల రమణారెడ్డి, నిమ్మల విజేందర్, పల్నాటి శ్రీనివాస్, పట్టెం శంకర్, బోయిన్ వినోద్, బొజ్జం రవి, క్యాతం సదయ్య, పబ్బ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



**ప్రజాపక్షం/చిట్యాల:**మండల కేంద్రం లోని ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించడం జరిగిందని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి తెలిపారు. శుక్రవారం పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సూదం సాంబమూర్తి ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. క్రీడా దినోత్సవం సందర్భంగా ఒలంపిక్స్లో స్వర్ణ పథకం సాధించిన ధ్యాన్సంద్ చిత్రపటానికి ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి పూలమాల విషయం ఘనంగా జయంతి వేడుకలు క్రీడా దినోత్సవం గా నిర్వహించారు. శ్రీరామ్ రవీందర్ మాట్లాడుతూ భారత దేశంలో మేజర్ ధ్యాన్చంద్ జయంతిని క్రీడా దినోత్సవం గా జరుపుకుంటామని హాకీ క్రీడలో మూడుసార్లు ఒలంపిక్స్ లో స్వర్ణ పతకం రావడానికి జట్టులో కీలక పాత్ర పోషించారని, ధ్యాన్ చంద్ హాకీ మాంత్రికుడిగా పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బొమ్మ రాజమౌళి, బుర్ర సదయ్య, నీలిమారెడ్డి, మోరిశెట్టి సుజాత, రామనారాయణ, సరళాదేవి, గడ్డం శంకర్, శ్రీనివాస్, ఉస్మానాలి, కల్పన, విజయలక్ష్మి, మౌనిక, బుజ్జమ్మ, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సూదం సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన కర్రె సిద్దవ్వ అనారోగ్యంతో సిద్దిపేటలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేరగా విషయం తెలుసుకున్న కోడూరు శివకుమార్‌గౌడ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి నేనున్నానని మనోధైర్యం చెప్పి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం కుటుంబ సభులు శివకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట శ్రీనివాస్‌రెడ్డి, సంజీవరెడ్డి, అభినయ్, తదితరులున్నారు.

## భిక్షపతికి నివాళులర్పించిన కడియం

**ప్రజాపక్షం/లింగాలఘణపురం** :మండలంలోని చీటూరు గ్రామంలోని గల మాజీ సర్పంచ్ ఉప్పల బిక్షపతి మృతి చెందగా, శుక్రవారం స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, బిక్షపతి భౌతిక గాయానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారిని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కడియం శ్రీహరి మాట్లాడుతూ, ఉప్పల బిక్షపతి, ఆర్ఎంపీ డాక్టర్ గా పనిచేస్తూ గ్రామంలో ఎంతో వైద్య సేవలు అందించారని, గ్రామ అభివృద్ధి కోసం, సర్పంచిగా ఎన్నికై, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని వారు తెలిపారు. బిక్షపతి మరణానికి వారి కుటుంబానికి తీరనిలోటని, తెలిపారు. ఈ కార్యక్రమంలో, జనగామ మార్కెట్ కమిటీ, వైస్ చైర్మన్, కొల్లూరి శివకుమార్ (నర్సింహులు), మాజీ జెడ్పిటిసి,



గుడి వంశీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, పోరెడ్డి మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ, పసుల సోమ నర్సయ్య, మాజీ సర్పంచ్, దూసరి గణపతి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలి

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**ప్రజాపక్షం/రాయపర్తి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం ఊకల్ గ్రామంలో మండల స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలన్నారు. ఆచరణకు సాధ్యం కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు గోస పడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందన్నారు. ఓటరు జాబితా రూపకల్పనలో ప్రభుత్వం అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందని నాయకులు ఓటరు లిస్టు పట్టుకొని గ్రామంలో ఇంటింటికీ తిరిగి ఓటు హక్కు ఉందో లేదో చూసుకోవాలన్నారు. కార్యకర్తలను



కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నాదన్నారు. పలువురు కాంగ్రెస్ నాయకులు ఉపేందర్‌రెడ్డి, యాకయ్య, బండపల్లి యాకయ్య, నరహరి, సత్యనారాయణ, వెంకన్న, రాజు, రమేశ్ బిఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు మునావత్ నర్సింహనాయక్, మాజీ ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, మాజీ జడ్‌పిటిసి రంగు కుమార్‌గౌడ్, ప్యాక్స్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు తదితరులు పాల్గొన్నారు.

## డిస్నీల్యాండ్‌లో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** దామెర మండలం ఒగ్లాపూర్‌లోని డిస్నీల్యాండ్ హై స్కూల్‌లో శుక్రవారం మేజర్ ధ్యాన్ చంద్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఎంతో అట్టహాసంగా, ఆనందంగా విద్యార్థులు ఉపాధ్యాయ బృందం కలిసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ధ్యాన్ చంద్ చిత్రపటానికి పాఠశాల ముఖ్య సలహాదారులు దయ్యాల మల్లయ్య, దయ్యాల సదయ్య, బాలుగు లక్ష్మి నివాసం పూలమాలలు వేశారు. పాఠశాల ముఖ్య సలహాదారులు ద య్యాల సదయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎవరైతే ఆటలకు దగ్గర అవుతారో వారు రోగాలకు దూరం అవుతారని ప్రతి రోజు ప్రతి ఒక్కరు శారీరకంగా శ్రమ పడాలని దాని కోసం వాకింగ్ రన్నింగ్ చేయడం అలవాటు చేసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని, మానసిక ఉల్లాసంగా ఉంటారని, ఆరోగ్యమే మహా



భాగ్యం అని అన్నారు. ప్రతి విద్యార్థి మీకు నచ్చిన ఆటలో ఎదిగి మన దేశానికి మంచి పేరు తేవాలని శ్రీ ధ్యాన్ చంద్ మన దేశానికి ఏ విధంగా పేరు తీసుకువచ్చారో ఆయన సేవల గురించి కొనియాడుతూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బి.శోభారాణి, దయ్యాల రాకేష్ భాను, దయ్యాల దినేష్ చందర్ పాల్గొని, క్రీడా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయడానికి కృషిచేసిన ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ బి.రాజ్ కుమార్, ఎం.తిరుపతిరెడ్డిను అభినందించారు.

## అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు

### తెలంగాణ టిడిపి రాష్ట్ర నాయకుడు ఎస్‌పికె సాగర్



**ప్రజాపక్షం/భూపాలపల్లి** :జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు ఎస్ పీ కే సాగర్ డిమాండ్ చేశారు. శుక్రవారం కాకతీయ ప్రెస్ క్లబ్ ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో పలు అక్రమ భవన ని ర్మాణాలు చేపడుతున్నారని, నివాస యోగ్యమైన భవనాలకు అనుమతులు తీసుకొని కమర్షియల్ భవనాల ను నిర్మిస్తున్నారని ఆరోపించారు. అంబేద్కర్ సెంటర్లో జి ప్లస్ 2 భవన నిర్మాణానికి టీఎస్ బీ పాసు ద్వారా దరఖాస్తు చేసుకున్న గృహ యజమాని ఏకంగా అనుమతులు లేకుండా సెల్లార్ తోపాటు పెంట్ హౌస్ ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. సెల్లార్లో గదులు నిర్మించారని ఆరోపించారు. ఈ విషయమై గత సంవత్సరం మున్సిపల్ అధికారులకు రాత పూర్వకంగా ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఫిర్యాదు చేసిన తర్వాత కేవలం జరిమాన విధించి చేతులు దులుపుకున్నారని అన్నారు. అనుమతులు లే కుండా అక్రమ నిర్మాణాలు చేపట్టిన భవనంలో ప్రైవే టు ఆసుపత్రి ప్రారంభానికి చర్యలు చేపడుతున్నారని, భూపాలపల్లి పరిధిలో భూగర్భ బొగ్గు గనుల నేపథ్యంలో సెల్లార్లకు ఎలా అనుమతులు ఎలా జారీ చేశారని నిలదీశారు. నాయకులు సిద్ధు, శ్రీకాంత్, జస్వంత్, నితీష్ తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకింగ్ పోటీలు



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** హసన్‌పర్తి మండల కేంద్రంలోని ఎర్రగట్టు గుట్ట ప్రాంతంలో ఉన్న కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో కిట్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకింగ్ పోటీలు అధ్యక్షుడు నాగమల్ల సుధీర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలకు వాకర్స్ సభ్యులందరూ ఎంతో ఉత్సాహంతో ముందుకు వచ్చి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా వాకర్స్ 303 క్యాబినెట్ సెక్రటరీ రాంచందర్, పీఆర్ఓ ఉపేందర్ పాల్గొన్నారు. అశోక్, కోశాధికారి గూడూరు లక్ష్మీనారాయణ, ముఖ్య సలహాదారులు బోడ యుగంధర్, చకిలం చంద్రశేఖర్, దూబల భాస్కర్, మురాల శంకర్ రావు, మధుసూదన్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, మస్నా కుమార్, గణేష్, వేల్పుల తిరుపపతి, వల్లల శ్రీకాంత్, మేకల ప్రకాష్, వీసం తిరుపతి రెడ్డి, అనిల్‌రెడ్డి, ఏరుకొండ రమేశ్, టీచర్ సత్యనారాయణ, సత్తెన్న, వల్లాల సదానదం పాల్గొన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు బహుమతులు అందచేశారు.

## రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :**శుక్రవారం రోజున వరంగల్ తూర్పు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలో గత కొన్ని రోజులుగా మంచినీటి పైప్ లైన్ పగిలి త్రాగు నీరంతా వృధాగా పోతుంది తద్వారా రోడ్డుపై ప్రవహించి రోడ్డంతా గుంతల మాయమై ప్రజలు ప్రమాదానికి గురవుతున్నారు. పైప్ లైన్ లీకేజీ పై మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజాప్రతినిధులు కార్పొరేటర్ ఇతర ఉన్నత అధికారులు కూడా ఈ యొక్క కేజీ పై స్పందించకపోవడం చాలా బాధాకరం వెంటనే పైప్ లైన్ లీకేజీ పనులు సత్వరమే పూర్తి చేసి రోడ్డు పనులు కూడా మరమ్మతు చేయవలసిందిగా తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు చిలువేరు రవీందర్, శిర బోయిన రాజు, తౌటం సంపత్ కుమార్, సుంచు మాధవ్, కాంద్రాతి రాజు, పోలేపాక సాయి, కుమార్, సింగారపు మురళి, , తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన సేవలందించాలి

## జిల్లా వైద్యాధికారి మధుసూధన్



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** రోగులకు మెరుగైప వైద్య సేవలందించాలని జిల్లా వైద్యాధికారి మధుసూదన్ అన్నారు. శుక్రవారం మండలంలోని అంబట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఈ సందర్భంగా ఉద్యోగుల హాజరు పట్టిక,రికార్డులు,పరిశీలించారు.అనంతరం ఆసుపత్రిలో ఓపి సేవలు,అత్యవసరమైన కుక్క కాటు, పాముకాటు మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో నీటి నిల్వలు ఉంటే చికెన్ గున్యా, మలేరియా, టైఫాయిడ్, లాంటి వ్యాధులకు గురయ్యే అవకాశాలు ఉంటాయని వ్యాధులు ప్రబలకుండా తీసుకునే జగ్రాత్తలు, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.భారీ వర్షాల నేపథ్యంలో రోడ్లు దెబ్బతిని రవానాసౌకర్యాలకు అంతరాయం ఏర్పడే అవకాశాలు ఉన్నందున ప్రసవ సమయానికి 15 రోజుల లోపు ఉన్న వారికి మహాదేవపూర్ సామాజిక ఆసుపత్రికి కాని జిల్లా ఆసుపత్రికి కాని పంపించాలని సూచించారు. పలిమెల మండలకేంద్రంలో నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులను పరిశీలించారు. పంకెన గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను సందర్శించి రోగులకు అందించే సేవలను అడిగి తెలుసుకుని మెరుగైన సేవలందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పిఓఎన్‌సిడి వైద్యులు సందీప్,ఎంఓ కళ్యాణి,జగదీష్ ఖన్నా,డిడిఎం మధుబాబు,హెచ్‌ఈఓ సోనాజీ,హెచ్‌వి లక్ష్మి,హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ,స్టాఫ్ నర్స్ మరియా,ల్యాబ్‌టెక్నిషియన్ చంద్రమోహన్,ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# ఇంకెన్నాళ్లు జరుపుతారు

## ప్రాణాలు పోతున్నా పట్టని అధికారులు

### ఎన్‌హెచ్ 365రహదారి అసంపూర్తి పనులనై గూడూరు మండల ప్రజలు పైర్

**ప్రజాపక్షం/గూడూరు:** 2016లో గూడూరు మండలం మీదుగా 365వ జాతీయ రహదారి వెళ్తుంటే మా పట్టణానికి మహర్ధశ వచ్చిందని అనుకున్నారు ప్రజలంతా అయితే నాటినుండి నేటి వరకు సైడ్ కాలువలు డ్రైనేజీ వ్యవస్థ రోడ్డు పక్కన అస్తవ్యస్తమైన గుంతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని వాపోతున్నారు.గూడూరు మండలంలో వ్యాపార సముదాల్లో ఉండేవారు డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక నీరు నిలువ ఉండి దోమలు తయార్రై డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా తదితర జ్వరాలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది.అయితే గతంలో మానుకోట అప్పటి కలెక్టర్ విపి గౌతంకు రోడ్డుకు ఇరువైపూలా పనులు జరపాలని చెప్పిన వెంటనే పనులు ప్రారంభించారు.ఆయన వెళ్ళిన తర్వాత మళ్లీ పనులు మొదటి వచ్చాయి.జాతీయ రహదారి తమ పట్టణం మీదుగా వెళ్లిందని సంతోషపడాలో ఆపేరు చెప్పుకొని రోడ్డుకు ఇరువైపులా పనులు జరుపకుండా పడేశారని భాధపడాలో మండల ప్రజలకు అర్థం కావడం లేదు ఇప్పటికైనా నేషనల్ హైవే అథారిటి అధికారులు చోరవ చూపించి మండల కేంద్రంలో పెండింగ్ పనులు పూర్తిచేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# గర్భిణులు ప్రభుత్వ దవాఖానలో పేరు నమోదు చేసుకోవాలి



**ప్రజాపక్షం/ మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది తో ఆరోగ్య కార్యక్రమాల పై సమీక్షా నిర్వహించడం జరిగింది. డాక్టర్ రవి మాట్లాడు తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పని చేస్తున్న సిబ్బంది ఉదయం 9 గంటల నుండి 4 గంటల వరకు డ్యూటీ లో ఉండాలని, ప్రతి గర్భిణీ ప్రభుత్వ దవాఖానలో మొదటి మూడు నెలలో నమోదు అయ్యే విధంగా, ప్రభుత్వ దవాఖాన ప్రసవాలు జరిగే చూడాలని, ప్రతి బుధవారం మరియు శనివారంలలో జరిగే పిల్లలకు ఇచ్చే వాక్సిన్ క్రమం తప్ప కుండా ఇచ్చి ప్రతిది ఆన్లైన్ అయ్యేల చూడాలన్నారు. అదేవిదంగా టిబి జబ్బు ఉన్న వారిని గుర్తించి క్రమం తప్పకుండా మందులు వాడేలా చూడాలన్నారు. ఆసంక్రిమిక వ్యాధులైన బిపి, షుగర్, కాన్సర్ ఉన్నవారికి ఎన్‌సిడికిట్ అందజేయాలన్నారు, తెలంగాణ డైగ్నోస్టిక్‌కు క్రమం తప్పకుండా రక్త నమూనాలు పంపాలన్నారు.అదేవిదంగా ప్రతి మంగళవారం, శుక్రవారం నాడు డ్రైడే పాటించాలన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజలలో అవగాహన కలిగించాలని తెలిపారు. డాక్టర్ స్వామి, పి హెచ్ ఎన్ ఓ మంగమ్మ, సూపెర్వైసోర్ కృష్ణ, సుదర్శన్,ఆచార్యులు, లక్ష్మి ,పల్లె దవాఖాన సిబ్బంది సిరి, సాయిశ్రీ, ఝాన్సీ, తరణి, ఉపేంద్ర, సౌజన్య, సతీష్, ఏ ఎన్ ఏం ఎస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం హెడ్ క్వార్టర్స్‌లో హాకీ మాంత్రికుడు మేజర్ దాన్యాచంద్ 20 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఎంపిడీవో కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు మండలంలోని పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.ఈకార్యక్రమాన్ని పురస్కరించుకొని గత సంవత్సరం జాతీయ రాష్ట్ర స్థాయిలో రాణించిన క్రీడాకారులను అతిథులు ఘనంగా సన్మానించడం జరిగింది.ఈసందర్భంగా ఎం ఈవో రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే క్రీడల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో రాణించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో 203౬ ఒలింపిక్స్ కీ ప్రాతినిధ్యం వహించాలని ప్రతి ఒక్కరు కోరుకోవాలని తెలిపారు.గూడూరు మండల పాఠశాల విద్యార్థులు ఒలంపిక్స్‌లో పాల్గోనేలా తీర్చిదిద్దుతూ ప్రోత్సహిస్తున్నామన్నారు.గూడూరు మండల పాఠశాల నుండి రాష్ట్ర జాతీయ స్థాయిలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎస్సై గిరిధర్ రెడ్డి పాపయ్య మండల ఒలంపిక్ అసోసియేషన్ పుష్పనీలా పిడి భిక్షపతి పిడి ప్రవీణ్ పిఈటి లక్ష్మయ్య ఉపాధ్యాయులు పాలోన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు సహకారం అందించిన దాతలు



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని దర్దేపల్లి లోని ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలకు రూ.25వేల విలువల గల సామాగ్రిని ఆయా పాఠశాలలకు దాతలు అందజేశారు. శుక్రవారం గ్రామానికి చెందిన జలగం కృష్ణ పాఠశాలకు రూ.15వేల విలువగల బ్రాస్ బ్యాండ్‌ను, చెత్త కుండీలను బహుకరించారు. అదే విధంగా ఉన్నత పాఠశాలకు చెందిన హిందీ ఉపాధ్యాయురాలు రజిత రెండు పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు సుమారు రూ.10 వేల విలువగల టై, బెల్ట్ ఐడీ కార్డులను బహుకరించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం వెంకటేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సేవా కార్యక్రమాలలో ముందుండడం ఆదర్శనీయమని, బడుగు, బలహీన వర్గాల పిల్లలను ఉన్నత శిఖరాలు అధిరోహించే విధంగా కష్టపడి పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం సుధాకర్, ఉపాధ్యాయ బృందం శ్రీనివాస్, పాపయ్య, ఝాన్సి, సోమమల్లయ్య, ఉప్పలయ్య, డి సూర్యప్రకాశ్, వెంకట నర్సయ్య, నాగజ్యోతి, క్రిస్టోఫర్, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# మంటపాల వద్ద నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** వర్షాలు పడుతున్న తరుణంలో గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని ఎన్పీడీసీఎల్ డీఈ వై రాంబాబు అన్నారు. మండల కేంద్రంలోని గణేష్ మండపాల వద్ద డీఈ రాంబాబు పర్యవేక్షించి మండపాలలో విద్యుత్ భద్రతా ప్రమాణాలు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనందున విద్యుత్ సిబ్బంది ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా పిల్లలను వారి తల్లిదండ్రులు ఒంటరిగా వదలకూడదన్నారు. ఈ సందర్భంగా విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రాంతాన్ని పరిశీలించి నిమజ్జనం చేసే రోజు అక్కడ తీసుకునే జాగ్రత్త చర్యల గురించి సంబంధిత ఏఈకి వివరించారు. ఈ కార్యక్రమంలో ఘనపూర్ ఏడీఈ రణదీర్‌రెడ్డి, జాఫర్‌గడ్ ఏఈ కె విశ్వసాహితి, సబ్ ఇంజనీర్ వరుణ్, అసిస్టెంట్ లైన్మెన్ ప్రభాకర్, అన్‌మ్యాన్‌డ్ వర్కర్ కృష్ణ, స్పాట్బిల్ రీడర్ రాకేష్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, వెంటనే రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగాని సుమ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన మండల మహాసభకు ముఖ్య అతిథిగా సుమ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడంతో రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలు ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న రూ.8వేల కోట్ల స్కాలర్‌సిప్స్, ఫీజ్ రియంబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పొదల లవకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు యాకన్న రాథోడ్, జిల్లా సహాయ కార్యదర్శి ఆర్య, మండల నాయకులు మురళి కృష్ణ, అరవింద్, రాకేష్, సాగర్, అరవింద్, నివేదిక, పూజిత, ఆనంద్, అఖిల్, శ్రీధర్, సాయి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# స్నేహ సంఘాల ఏర్పాటుతో సమాజంలో మార్పు




**ప్రజాపక్షం/ఖానాపూర్:** స్నేహ సంఘాల ఏర్పాటుతో సమాజంలో మార్పు తీసుకురావచ్చని మం డల ఎస్ఐ రఘుపతి అన్నారు. మండలంలోని చైతన్య మండల సమాఖ్య ఆధ్వర్యంలో అధ్యక్షురాలు తుడి ప్రభావతి ఆధ్వర్యంలో స్నేహ అవగాహన సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఎస్ఐ హాజరై మాట్లాడుతూ 15 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల బాలికలతో స్నేహ సంఘాలు ఏర్పాటు చేయడం ద్వారా గ్రామస్థాయిలో మంచి మార్పు తీసుకురావచ్చని అన్నారు. బాలికల ఆరోగ్యం, విద్య, బాల్య వివాహాల నివారణ వంటి అంశాలపై వివరించారు. సంఘంలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే తగిన పరిష్కారం చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సునీల్, మండల సమాఖ్య అకౌంటెంట్ బొమ్మగాని సంధ్యారాణి , ఆపరేటర్ ఏరుకొండ శ్రీను, అటెండర్ స్వరూప, విఓఏలు చూడి సునీత, హంసరాణి, ఏఎన్ఎం సునీత, అంగన్‌వాడీ టీచర్లు నాగమణి, సుజాత, ఆశా వర్కర్ సునీత, లేడి కానిస్టేబుల్, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యుత్ పరిక-రాలుఊ వినియోగించాలి

**ప్రజాపక్షం/ఖానాపూర్:** గణేష్ మండపాలలో విద్యుత్ పట్ల నిర్లక్ష్యం వహించగా భద్రత చర్యలు పాటించి నాణ్యతతో కూడిన విద్యుత్ పరికరాలను వినియోగించాలని మండల ట్రాన్స్ కో ఏఈ మంగమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఏఈ మంగమ్మ మాట్లాడుతూ మండపాలను విద్యుత్ లైన్ల క్రింద లేదా విద్యుత్ లైన్లు లేదా ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర ఏర్పాటు చేయద్దని, రేటెడ్ ఈఎస్‌సిబి, అవసరమైన ఎంసిబిలు మండపాలలో ఏర్పాటు చేయాలన్నారు. వైరింగ్ లైసెన్స్ పొందిన ఎలక్ట్రిషియన్‌తో చేయించానలి, వైరింగ్ ఎలాంటి జాయింట్లు లేవని తనిఖీ చేసి నిర్ధారించుకోవాలని, కనెక్ట్ చేయబడిన లోడ్ల ప్రకారం సరైన ఇన్సులేషన్‌తో రేటెడ్ కేబుల్ వైర్లను ఉపయోగించాలని, సర్వీసు కేబుల్స్‌ను హుకింగ్ చేయవద్దని, విద్యుత్ వైర్లు ఇనుప పైపులను తాకరాదని, తప్పనిసరి అయితే తాకే ప్రదేశాలలో సరైన ఇన్సులేషన్‌ను అందించాలని, వైర్లను నేలపై ఉంచవద్దని తప్పనిసరి అయితే సరైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# వృత్తి విద్య ల్యాబ్‌లను పరిశీలించిన జాయింట్ డైరెక్టర్ దుర్గా ప్రసాద్



**ప్రజాపక్షం /మరిపెడ:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని తెలంగాణ మోడల్ పాఠశాలను మోడల్ స్కూల్ సొసైటీ జాయింట్ డైరెక్టర్ దుర్గాప్రసాద్ సందర్శించారు. వార్షిక పర్యవేక్షణలో భాగంగా శుక్రవారం మోడల్ పాఠశాలలో ఏర్పాటుచేసిన వృత్తి విద్య ల్యాబ్ లను పరిశీలించారు రిటైల్ మరియు మీడియా ఎంటర్టైన్మెంట్ శాఖల వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతిలో మంచి మార్కులు తెచ్చుకొని ఉన్నత స్థానాల్లో ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం పాఠశాల ప్రాంగణం ఘంటసాల మరియు తరగతి గదులను పరిశీలించారు. ఉపాధ్యాయుల టీచింగ్ డైరీలు మరియు ముఖ్యమైన రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను అభినందించారు.

# అందుబాటులో ఓటర్ లిస్ట్

## గూడూరు గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్

ప్రజాపక్షం/గూడూరు; స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఓటర్ లిస్ట్ గూడూరు మండల కేంద్రానికి చేరిందని గూడూరు గ్రామపంచాయతీ ప్రజలు 28 ఆగస్టు 2025 నుండి అందుబాటులో ఉంటుంది కనుక ప్రతి ఒక్కరు తమ పేరు ఉందో లేదో చూసుకోవాలని గూడూరు గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్ కొరారు.ఎవరికీ ఎలాంటి అభ్యంతరం ఉన్న గ్రామపంచాయతీ ఈఫిసులో సమాచార ఇవ్వాలని సూచించారు.

# గీత కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

### కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్



**ప్రజాపక్షం/ములుగు:** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గౌడ్‌లకు 15 శాతం రిజర్వేషన్లు కలిస్తూ తెచ్చిన మద్యం పాలసీ వలన గత కార్మికులకు ప్రయోజనం లేదని, కల్లుగీత సొసైటీలకు, టిఎఫ్‌టి గ్రామాలకు ఇవ్వాలని, ఎన్నికల ప్రణాళికలలో ఇచ్చిన హామీలని అమలు చేయలని తెలంగాణ కల్లు గీతా కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో రంగు సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మద్యం షాపులలో రిజర్వేషన్లు పెంచితే ప్రభుత్వానికి లాభం తప్ప నష్టం ఉండదన్నారు. మద్యం షాపుల టెండర్లలో గౌడ్‌లకు 15 శాతం, ఎస్‌సిలకు 10 శాతం, ఎస్‌టిలకు 5 శాతం రిజర్వేషన్లు గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం కల్పించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికతో గౌడ్‌లకు 25 శాతం పెంచుతామని చెప్పిందని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలన్నారు. మద్యం వలన కల్లుగీత వృత్తి దెబ్బతింటుందని గత టిఆర్‌ఎస్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చొరవతో మద్యం వేల పాటల్లో గౌడ్‌లకు 15 శాతం రిజర్వేషన్లు కల్పించినట్లు తెలిపారు. ప్రభుత్వ పునరాలోచించి మాట నిలబెట్టుకోవాలన్నారు. ప్రమాదానికి గురైన గీతా కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్‌గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలని, ప్రమాద నివారణకు వృత్తి చేసే వారందరికి సేఫ్టీ కిట్టులు ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన కొత్త వారికి పెన్షన్ అమలు చేయాలని, నీరా, తాటి ఈత ఉత్పత్తులు కేంద్రాన్ని ప్రారంభించాలని, ఎన్నికల ప్రణాళికలో గీతా కార్మికులకు ఇచ్చిన హామీలన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికులు పోరాటానికి సిద్దమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, పులి రమేష్ గౌడ్, ఉయ్యాల మధుకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ రైల్వేస్టేషన్‌లో 6 కేజీల గంజాయి పట్టివేత

**ప్రజాపక్షం/ వరంగల్ :** వరంగల్ రైల్వే స్టేషన్‌లో 6 కేజీల గంజాయి పట్టుకున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ సీఐ నాగరాజు తెలిపారు. సీఐ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ రైల్వే స్టేషన్‌కు పెద్ద మొత్తంలో గంజాయి రైళ్లలో వస్తుందని సమాచారం అందుకున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ హైదరాబాద్ నుంచి వరంగల్ రైల్వే స్టేషన్‌కు శుక్రవారం చేరుకున్నారు. వరంగల్ రైల్వే పోలీస్ సీఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్సై వెంకటేశ్వర్లు సిబ్బంది కలిసి రైల్వే స్టేషన్‌లో పరిశీలించారు. అనంతరం బయటకు వచ్చే గేట్ సమీపంలో ఒక బ్యాగును కనుగోన్నారు. ఆ బ్యాగు తెరిచి చూడగా 6 కేజీల గంజాయి ప్యాకెట్ ఉన్నాయి. ఆ వ్యక్తి బ్యాగ్‌ను వదిలివెళ్లిపోయారు. పట్టుకున్న గంజాయి విలువ రూ.3 లక్షలు ఉంటుందని సీఐ తెలిపారు.

## బాలాజీ టెక్నో స్కూల్ లో జాతీయ క్రీడా దినోత్సవం



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట మండలం లక్నేపల్లి లోని బాలాజీ టెక్నో స్కూల్లోలో ఎన్‌సిసి పదవ బెటాలియన్ సూచనల మేరకు ఎన్‌సిసి థర్డ్ ఆఫీసర్ ఎండి రియాజుద్దీన్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 29 ని భారతదేశం జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటుందని, ఈరోజు అన్ని కాలాలలోనూ గొప్ప ఫీల్డ్ ఆటగాడిగా విస్తృతంగా పరిగణించబడే దిగ్గజ మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినాన్ని సూచిస్తుందని, ఈ సంవత్సరం క్రీడా వేడుకలకు ఫిట్ ఇండియా మిషన్ నాయకత్వం వహిస్తుందని, ప్రతి సంవత్సరం ఖేల్ కే మైదాన్ మై అనే థీమ్ తో దేశవ్యాప్తంగా క్రీడలను నిర్వహిస్తారని తెలిపారు. మేజర్ ధ్యాన్ చంద్ 1929 నుండి 1936 వరకు ఒలంపిక్స్ లో భారతదేశ ఆధిపత్యం చెలాయించేలా కృషి చేశాడని, వీరి నాయకత్వంలో భారత్ 1948లో హాకీ క్రీడలో స్వర్ణం సాధించిందని తెలిపారు. దేశంలో క్రీడా కార్యకలాపాలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో జాతీయ క్రీడా దినోత్సవాన్ని తొలిసారిగా 2012లో జరుపుకున్నారని తెలిపారు. జాతీయ క్రీడా దినోత్సవం నాడు రాష్ట్రపతి మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న క్రీడా పురస్కారాన్ని క్రీడాకారులకు అందజేస్తారని వివరించారు. విద్యార్థులకు, ఎన్‌సిసి క్యాడేట్లకు క్రీడా పోటీలను నిర్వహించా రు. పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు భవాని చంద్, రవీందర్ రెడ్డి, పార్వతి, వినోద్, గోపి, సతీష్, అరుంధతి, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా రమేష్



**ప్రజాపక్షం/ములుగు:**భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నగరపు రమేష్‌ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం జిల్లా కమిటీని ప్రకటించగా ములుగు పట్టణ కేంద్రానికి చెందిన నగరపు రమేష్‌ను రెండవ సారి ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగిందని తెలిపారు. గతంలో విద్యార్థి పరిషత్ కార్యకర్తగా పని చేసిన రమేష్ ములుగు మండలాధ్యక్షులుగా, ములుగు బాగ్ కన్వీనర్‌గా, వివిధ హోదాల్లో పని చేసి బిజెపి యువ మోర్చా ములుగు జిల్లా అధ్యక్షులుగా, బిజెపిలో పలు బాధ్యతలు నిర్వహించి తెలంగాణ ఉద్యమంలో తనకంటు ముద్ర వేసుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ రమేష్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి గెలుపు కోసం పాటు పడతానన్నారు. నా నియామకానికి కృషి చేసిన రాష్ట్ర నాయకత్వానికి, మాజీ రాజ్యసభ సభ్యుడు గరికపాటి మోహన్‌రావు మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారాంనాయక్, బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతలపూడి భాస్కర్‌రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతాం

### ఎంసిపిఐ(యు)జిల్లా కార్యదర్శి రమేష్




**ప్రజాపక్షం/ నర్సంపేట :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతామని అందుకోసం నర్సంపేట డివిజన్‌లో గడపగడపకు ఎంసిపిఐ(యు) నేతలు వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకుంటారని ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఎంసిపిఐ(యూ) పార్టీ నర్సంపేట మండల కమిటీ సమావేశం భైరబోయిన నర్సయ్య అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. తొలుత వామపక్ష నేతలు సురవరం సుధాకర్ రెడ్డి, ఎంసిపిఐ(యు) కేరళ నాయకులు నారాయణన్ మృతి పట్ల సమావేశం రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేస్తూ, మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరిస్తామన్నారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరు బాటకు శ్రీకారం చుడుతామన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాపురావు, వంగల రాగసుధ, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, కేశెట్టి సదానందం, కర్నె సాంబయ్య, గుర్రం రవి, గణిపాక బిందు, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం అందించాలి



**ప్రజాపక్షం/ములుగు:**భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని బిఆర్‌ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తాడ్వాయి మండలంలోని ఊరట్టం, కన్నెపల్లి, నార్లాపూర్ గ్రామాలలో నష్టపోయిన రైతులతో కలసి ఆమె పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ మేడారం ఊరట్టం, కన్నెపల్లి, నార్లాపూర్ గ్రామాలలో వందలాది ఎకరాల పంట నష్టం జరిగిందని అలాగే దాదాపు వందల ఎకరాల వ్యవసాయ భూములలో ఇసుక మేటలు ఉన్నాయని రెవెన్యూ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేల చొప్పున నష్టపరిహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మాజీ జడ్పిటిసి శ్రీనివాసరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పోగు నగేష్, మాజీ సర్పంచ్‌లు చిడెం బాబురావు, గొంది శ్రీధర్, సిద్దబోయిన చిన్నక్క, శివరాజు, ఏటూరునాగారం మాజీ సర్పంచ్ ఈసం రామ్మూర్తి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు జాడి బాబురావు, మాజీ ఎంపిటిసి సోలం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి కారు బోల్తా

### నలుగురికి తీవ్ర గాయాలు





**ప్రజాపక్షం/ఖానాపూర్:** అదుపు తప్పి కారు బోల్తా పడిన సంఘటన మండలంలోని చిలుకమ్మనగర్ గ్రామ సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే నర్సంపేట నుండి కొత్తగూడెం వైపు వెళ్తున్న కారు అదుపుతప్పి బోల్తా పడిందని, ఒకే కుటుంబానికి చెందిన నలుగురు తీవ్రంగా గాయపడడంతో స్థానికులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారిని బయటి తీసి పోలీసులకు సమాచారం అందించారు. బాధితులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. గాయపడ్డ వారు ములుగు జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.

## బాధ్యత లేని ఎస్‌సి వెల్ఫేర్ కళాశాల ప్రిన్సిపాల్‌ను విధుల నుంచి తొలగించాలి



**ప్రజాపక్షం/ములుగు:** విద్యార్థులు కళాశాలలో ఏం చేస్తున్నారో కనీసం పట్టించుకోని మల్లంపల్లి ఎస్‌సి వెల్ఫేర్ కళాశాల ప్రిన్సిపాల్‌ను తక్షణమే విధుల నుండి తొలగించాలని ఎంఆర్‌పిఎస్ ములుగు జిల్లా ఇన్‌చార్జి చాతాళ్ల రమేష్ మాదిగ, ఎంఆర్‌పిఎస్ జాతీయ నేత దళితరత్న నెమలి నర్సయ్య మాదిగలు డిమాండ్ చేశారు. ఈ విషయమై శుక్రవారం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించి అనంతరం వారు మాట్లాడుతూ మల్లంపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఎస్‌సి వెల్ఫేర్ కళాశాలలో గురువారం రాత్రి ఆరుగంటల సమయంలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న సీనియర్ విద్యార్థులు ముగ్గురు అదే కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందిన జూనియర్ విద్యార్థులను నిర్దాక్షిణ్యంగా విచక్షణ లేకుండా విపరీతంగా మానవ అవయవాలపై విపరీతంగా కొట్టే పరిస్థితి రావడానికి పూర్తి బాధ్యుడైన కళాశాల ప్రిన్సిపాల్, వార్డెన్‌లపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని తక్షణమే ప్రిన్సిపాల్‌ను బాధ్యులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ములుగు మండల ఇన్‌చార్జి పెల్లి రమేష్, ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు వావిలాల స్వామి, విహెచ్‌పిఎస్ రాష్ట్ర నాయకులు మంచోజు చంద్రమౌళి, స్వేచ్ఛ జేఏసి జిల్లా అధ్యక్షుడు కొండగొర్ల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం

### ఎస్ఐ సిహెచ్ రఘుపతి



**ప్రజాపక్షం/ఖానాపూర్:** క్రీడలతో శారీరక ధృడత్వంతో పాటు మానసికోల్లాసం వస్తుందని ఖానాపూర్ ఎస్ సిహెచ్ రఘుపతి అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని బుధరావుపేట జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థిని, విద్యార్థులకు శుక్రవారం క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎస్ఐ హాజరై మాట్లాడుతూ క్రీడల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలలో అత్యున్నత ప్రతిభ చూపాలని విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన అండర్ 15 రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్‌కు ఎంపికైన విద్యార్థి పి సాయి చరణ్‌కు సర్టిఫికెట్‌ను అందించారుర. ఈ కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపాల్ సయ్యద్ ఆరిఫ్ హుస్సేన్ అధ్యక్షతన జరుగగా వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు కె దేవేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

సిడిపిఒ హేమభార్గవి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని సీడీపీఓ హేమభార్గవి అన్నారు. శుక్రవారం శివ్వంపేటలో మండల అంగన్‌వాడీ టీచర్లతో కలసి సమావేశం నిర్వహించి మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్లు తప్పకుండా సమయపాలన పాటించాలని, అంగన్‌వాడీ కేంద్రం చుట్టు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. ఆట, పాటల ద్వారా ఫ్రీస్కూల్ విద్యాబోధన చేయాలన్నారు. అంగన్‌వాడీ కేంధ్రాల నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్‌వాడీ టీచర్లు ప్రతిరోజు ఆన్‌లైన్ వర్క్ పూర్తి చేయాలన్నారు. ఆన్‌లైన్ సమస్యలు ఉంటే సూపర్‌వైజర్లుకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల సూపర్‌వైజర్లు వసుమతి, సంతోష, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం బిజిలీపూర్ గ్రామానికి చెందిన మొండి నర్సింలుకు ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి సహకారంతో, మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా సహకారంతో రూ. 51వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు కాగా బాధిత కుటుంబానికి మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామకమిటి అధ్యక్షులు ముద్దగల్ల లక్ష్మి నర్సయ్య, ఫాజిల్, దొడ్ల అశోక్, మియ్యడి సింహం పాల్గొన్నారు.

## పేటలో షోరూం ప్రారంభించిన ఎంపి రఘునందన్‌రావు

**ప్రజాపక్షం/ సదాశివపేట :** సదాశివపేట లోసాయి గణేష్ క్లాత్ షోరూంను ఎంపి రఘునందన్‌రావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడుతూ షోరూం ను ఏర్పాటు చేసిన దేవుల పల్లి మల్లికార్జున్ ను అభినందించడం జరిగింది. షోరూమ్, లో ఏర్పాటు చేయడం ద్వారా మరికొందరికి ఉపాది కల్పిండం జరుగుతుందన్నారు. అనంతరం ఎంపి రఘునందన్‌రావు , రావుల పల్లి ,మల్లి ఖార్జున్ ,జీర్లపల్లి, వెంకన్న. శాలువా వేసి పూలమాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీర్ల పల్లి, వెంకన్న ,జీర్లపల్లి సంజయ్, గుప్తా, జిర్ల పల్లి అజయ్ గుప్తా , బిజేపి నాయకులు రాజేశ్వరరావు, దేశ్పాండే మాణిక్‌రావు , కొవూరి సంగమేశ్వరి తోట చంద్ర శేఖర్, శ్రీశైలం, యాదవ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి

జిల్లా రైతు సంఘం నాయకులు సర్దార్

**ప్రజాపక్షం/రేగోడ్ :** మండల కేంద్రంలోని గత నాటుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు పంట పొలాలు నీటిలో మునిగాయి మెదక్ జిల్లా రైతు సంఘం నాయకులు సర్దార్ పాటిల్ అన్నారు. అనంతరం అయన మాట్లాడుతూ 50 ఎకరాల పైగా రాష్ట్ర నష్టం జరిగిందని రైతులను అదుకోవాలని అన్నారు.

# కాంగ్రెస్ హయాంలో రైతులు ఇబ్బందులు పడాల్సిందేనా?

ఎకరాకు రూ.25వేల నష్టపరిహారం అందించాలి

ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్ :** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారిందని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం మండల పరిధిలో గండిపడిన కోనాపూర్ చెరువును పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గండి పడటంతో సుమారు 100 ఎకరాల్లో సాగు చేసిన వరి పంట నీట మునిగినట్లు చెప్పారు. కాగా వర్షంలో తడుస్తూ రైతులు యూరియా కోసం దుకాణాల వద్ద పడిగాపులు కాస్తుండగా, మరోవైపు వరద కష్టాలతో సాగు చేసిన పంటలు నీట మునుగుతున్నట్లు స్పష్టం చేశారు. నియోజకవర్గ పరిధిలో వేలాది ఎకరాలలో వరి, పత్తి, మొక్కజొన్న, కూరగాయల పంటలకు నష్టం వాటిల్లగా, ఎకరాకు రూ 25 వేల చొప్పున ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుబంధు సకాలంలో ఇవ్వకపోవడంతో రైతులు అప్పులు చేసి పంటలు సాగు చేయగా, యూరియా ఎరువు అందక పిల్లాపాపలతో రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. అయితే వ్యవసాయ రంగంపై ముందు చూపులేని కాంగ్రెస్ ప్రభుత్వం యూరియాను అందుబాటులో ఉంచకపోవడం ఫలితంగా కష్టాలు మొదటికొచ్చినట్లు ఎద్దేవా చేశారు. రైతులపై కక్ష పెంచుకున్న బిజెపి రాష్ట్రానికి యూరియా కేటాయించకపోవడం సిగ్గుచేటు కాగా, ఇక్కడి కేంద్ర మంత్రులు పట్టించుకోకపోవడం పట్ల తప్పుపట్టారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి సరిపడా యూరియా సాధించాలని, లేని పక్షంలో రైతులు ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజల్లో ఇప్పటికే చులకన కాగా, పంట నష్టపరిహారంపై జిల్లా యంత్రాంగం స్పందించి వెంటనే రైతులను ఆదుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల పార్టీ అధ్యక్షుడు బెండే మధు, గ్రామ సర్పంచ్ బాల్ చందర్, నేతలు ఆంజనేయులు, మల్లేశం, సత్తయ్య, బాల నర్సయ్య, రాజయ్య, నవీన్, కృష్ణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో సత్తా చాటాలి

గ్రామీణ క్రీడాకారులకు చక్కటి భవిష్యత్తు

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

కబడ్డీ జాతీయ క్రీడాకారిణి డాక్టర్ బండారి మాధవి



**ప్రజాపక్షం/గజ్వేల్ :** ఒలంపిక్ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ స్ఫూర్తితో విద్యార్థులు క్రీడల్లో సత్తా చాటాలని కబడ్డీ జాతీయ క్రీడాకారిణి డాక్టర్ బండారి మాధవి పేర్కొన్నారు. బేగంపేట ఎస్సై మహిపాల్ రెడ్డి, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శివకుమార్ లతో కలిసి నెంటూరు లోని విశ్వశాంతి ఉన్నత పాఠశాలలో క్రీడాకారుడు ధ్యాన్చంద్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి 3K రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాకీ క్రీడలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ధ్యాన్చంద్ ఖేల్ రత్న అవార్డు పొంది దేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చినట్లు గుర్తు చేశారు.

ముఖ్యంగా ఆయన హయాంలో క్రీడారంగంలో స్వర్ణ యుగం కాగా, మూడు పర్యాయాలు ఒలింపిక్ క్రీడల్లో బంగారు పతకాలు సాధించి పెట్టినట్లు స్పష్టం చేశారు. విద్యార్థులు క్రీడలతోపాటు విద్యలోనూ చక్కటి ప్రతిభ చాటి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అయితే విద్యార్థులు తప్పుడు మార్గాలు ఎంచుకోకుండా, మత్తు పదార్థాలకు బానిస కాకుండా, లక్ష్య సాధన దిశగా ముందుకెళ్లాలని స్పష్టం చేస్తూ అప్పుడే తల్లిదండ్రులు, గురువులు, చదువుకున్న పాఠశాలకు గౌరవం వస్తుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులే అన్ని రంగాల్లో ముందుంటుండగా, అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ చక్కటి పౌరులుగా ఎదగాలని వివరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కొండల్ గౌడ్, పాఠశాల నిర్వాహకులు దేవి దయాకర్ తదితరులు పాల్గొనగా, ప్రతిభ చాటిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేశారు. కాగా విద్యార్థులను జాతీయ స్థాయిలో తీర్చిదిద్దిన పిఈటి శ్రీకాంత్ ను అభినందిస్తూ సత్కరించారు.

# రాష్ట్రంలో...యూరియా పాపం బిజెపిదే!

రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటాం

డిసిసి అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్ :** రాష్ట్రంలో యూరియా పాపం కేంద్రం లోని బిజెపి ప్రభుత్వానిదేనిని, సాగుకు సరిపడా యూరియాను కేటాయించకుండా ప్రధాని నరేంద్ర మోడీ రైతుల ఉసురు పోసుకుంటున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నర్సారెడ్డి విమర్శించారు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల చెరువులు, కుంటలను పరిశీలించారు. సింగాటంలో బాధితులకు దుప్పట్లు పంపిణీ చేశారు. బెజుగామ చెరువుకు గండి పడకుండా కాపాడిన గ్రామస్తులను అభినందించారు. అల్పపీడన ప్రభావంతో పడిన వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని స్పష్టం చేశారు. పంట నంష్ట అంచనాలో యంత్రాంగం నిమగ్నమైందని చెప్పారు. అయితే యూరియాపై ఇక్కడి కేంద్ర మంత్రులు పట్టించుకోకపోవడం లేదని, అంతే కాకుండా రైతులపై కక్ష గట్టి రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు పడుతున్న ఇబ్బందులు, యూరియా సమస్య పరిష్కారానికి సహకరించాల్సిన బిఆర్ఎస్ రైతులను తప్పుదోవ పట్టిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ భూంరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మండల పార్టీ బాధ్యుడు సుఖేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఆజార్, నేతలు కర్ణాకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, నక్క రాములు గౌడ్, శివారెడ్డి, లింగారెడ్డి, ఉడెం శ్రీనివాస్ రెడ్డి, అజ్గర్, అరుణ్ పాల్గొన్నారు.



## పంటల నష్టంపై వివరాలు సేకరిస్తున్న వ్యవసాయ అధికారులు

**ప్రజాపక్షం/రేగోడ్ :** గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు పంట పొలాలు నీటి లో మునిగాయి మూడు రోజులుగా నీటిలో పంటలు ఉండడంతో పాడైపోతున్నాయని రైతుల ఆందోళన చెందుతున్నారు నీటిలో ఉన్న పంటలను పరిశీలించారు వ్యవసాయ అధికారులు జావిద్ ఏఈవోలు రైతులకు తగు సూచనలు ఇచ్చారు పత్తిలో నీరు నిల్వకుండా కాలువలు చేసుకోవాలని సూచనలు ఇచ్చారు ప్రభుత్వానికి నివేదికలు అందిస్తామని వ్యవసాయ అధికారులు జావిద్ తెలిపారు వర్షం కారణంగా పలు గ్రామాల్లో ఇండ్లు కూలిపోయనట్లు రెవెన్యూ అధికారులకు బాధితులు దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు ఇండ్లు కూలిపోవడంతో ధాన్యం బట్టలు తడిసి పడిపోయాయని బాధితులు తెలిపారు



## విపత్తు నివారణ చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం విఫలం

మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/రామాయంపేట :** భారీ వర్షాలతో విపత్తు సంబవించినా నివారణ చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆరోపించారు. గత మూడు రోజులుగా కురిసిన వర్షాలకు మండలంలోని పర్వతాపూర్ గ్రామంలో పుష్పాల వాగు బ్రిడ్జి కూలిపోయిన విషయం తెలుసుకున్న పద్మాదేవేందర్‌రెడ్డి పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం ఘటనా స్థలాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున ఆస్థి, ప్రాణ, పంట నష్టం జరిగినా ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తామని ప్రకటించకపోవడం శోచనీయమన్నారు. ముఖ్యమంత్రి మెదక్ పర్యటనకు వచ్చినప్పటికి బాదితులను పరమార్శించకపోవడం బాదాకరం అన్నారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు 25వేల నష్టపరిహారం చెల్లించాలని, వరదల కారణంగా తెగిపోయిన చెరువులు, రహదారులు, బ్రిడ్జిలను వెంటనే పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. నీరు, విద్యుత్ సమస్య జఠిలంగా ఉన్నా పరిష్కారానికి చర్యలు తీసుకోవడంలో విఫలమైందన్నారు. ఆమె వెంట ప్రాథమిక సహకార సంఘం చైర్మెన్ బాదె చంద్రం, నాయకులు ఉమా మహేశ్వర్, బోయిని స్వామి, కిషన్, సుభాష్, ఈశ్వర్, శంకర్, దప్పు విజయ్, రాజు,మైలారం శ్యాములు, శ్రీశైలంరెడ్డి, బిక్షపతి, సాకలి స్వామి, రాజు, సత్యపాల్, ప్రభాకర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## మల్కాపూర్ వద్ద చెరువును పరిశీలించిన ఆర్డీఓ ,డిఎస్పీ

**ప్రజాపక్షం/ కొండాపూర్ :** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కొండాపూర్ మండల పరిధిలోని మాల్కాపూర్ పెద్ద చెరువు వరద ప్రవాహం పెరగడంతో చెరువు లో నీటి మట్టం పెరిగి అలుగు పారుతుంది. గురువారం కొండాపూర్ తహసీల్దార్ అశోక్ చెరువును పరిశీలించి మూడు గేట్లు తెరిచి నీటినీ దిగువకు వదిలారు కాగా శుక్రవారం సంగారెడ్డి ఆర్డీఓ రవీందర్‌రెడ్డి, డిఎస్పీ సత్తయ్య, గౌడ్ ఇరిగేషన్ ,రెవెన్యూ పోలీసు అధికారులతో కలిసి చెరువును సందర్శించి పరిశీలించారు. చెరువులో ఎవరు చేపలు పట్టవద్దని చెరువు కట్టపైకి ఎవరిని అనుమతించవద్దని ఏలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డిఎస్పీ ,ఆర్డీల తోపాటు కొండాపూర్ తహసీల్దార్ బి. అశోక్, కొండాపూర్ సీఐ సుమన్ కుమార్ ఎస్సై సోమశ్వరి ఇరిగేషన్ ,రెవెన్యూ అధికారులు ఉన్నారు.

# అన్ని రంగాలలో ఆడపిల్లలను ప్రోత్సహించాలి

## విద్యార్థులు తమకు ఇష్టమైన కోర్సులనే ఎంచుకోవాలి

### పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు



**ప్రజాపక్షం/సంగారెడ్డి :** అన్ని రంగాలలో ఆడపిల్లలను ప్రోత్సహించాలని, విద్యార్థులు తమకు ఇష్టమైన కోర్సులనే ఎంచుకోవాలని, క్రీడాదినోత్సవ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు అన్నారు. ప్రతి జీవితంలో క్రీడలు ఒక భాగం కావాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు.సంగారెడ్డి అంబేద్కర్ గ్రౌండ్‌లో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవాన్న ఘనంగా నిర్వహించారు. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని జిల్లా క్రీడాభిమానులు విద్యార్థులు ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకలకు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ క్రీడా దినోత్సవాన్ని జెండా ఊపి హాకీ పోటీలను ప్రారంభించారు. జాతీయ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ క్రీడా వేడులకు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ముఖ్య అతిథిగా హాజరై హాకీ క్రీడలు ప్రారంభించారు. ఈసందర్భముగా పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు మాట్లాడుతూ అన్ని రంగాలలో ఆడపిల్లలను ప్రోత్సహించాలని, విద్యార్థులకు పుస్తకాలతో పాటు క్రీడలు కూడా సమానంగా అవసరం అని పేర్కొన్నారు. తల్లిదండ్రుల ఆలోచన విదానంలో మార్పు రావాలని విద్యార్థులు తమకు ఇష్టమైన కోర్సులు ,రంగాలు ఎంచుకునే స్వేచ్ఛ కల్పించాలని సూచించారు. సౌండ్ మైండ్ ఇన్ సౌండ్ అని ప్రాచీన తత్వవేత్తలు చెప్పిన వాక్యం ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్ జిల్లా యువజన క్రీడాశాఖ అదికారి ఖాసీం బేగ్ ఓలింపిక్స్ అసోసియేషన్ సెక్రటరీ చంద్రశేఖర్, బాక్సింగ్ అసిస్టెంట్ హనుమంత్ గౌడ్, వాటీబాల్ అసిస్టెంట్ కృష్ణ మచ్చేందర్ ఖోఖో హరికృష్ణ, హాకీ రాహుల్, సాయికుమార్, కుమార్ వాసు కరాటే వాసు, టీజీపేట సుభాష్ పేట టీఎస్ గౌసుద్దీన్, రగ్బీ కిష్టయ్య, ఉపాధ్యాయులు పిఈటీలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఈశ్వర మార్కండేయ మందిరం పాలకమండలి నాయకుల ఎన్నిక

**ప్రజాపక్షం/సదాశివపేట :** ఈశ్వర మార్కెండేయ పాలక మండల చైర్మేన్ గా వెంకన్న ప్రమాణ స్వీకారోత్సవం ముఖ్య అతిధిగా టిజిఐఐసి చైర్మేన్ నిర్మల జయప్రకాశ్‌రెడ్డి సదాశివపేట పట్టణంలోని ఈశ్వర మార్కెండేయ మందిర పాలక మండల చైర్మన్‌గా వెంకన్న ప్రమాణ స్వీకారోత్సవం చేశారు. ఈ సందర్బంగా టీజీఐఐసి చైర్మన్ నిర్మల జయప్రకాశ్‌రెడ్డి, మాట్లాడుతూ పాలక మండలి కార్యకలాపాల ద్వారా దేవాలయ అభివృద్ధికి భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలని తెలిపారు. కొత్త చైర్మేన్ వెంకన్న కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన వెంకన్న మాట్లాడుతూ భక్తుల సహకారంతో దేవాలయాన్ని అబివృద్ధి చేసి పారదర్శకతతో పాలన నడిపేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిసీ చైర్మన్ రామ్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అద్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మండల అద్యక్షుడు సిద్దన్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కంది కృష్ణ దేవదాయ శాఖ ఈవో రామారావు



# యువకులను రక్షించేందుకు ఆర్మీ యత్నాలు

**ప్రజాపక్షం/మెదక్ :** మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం పోచారం ప్రాజెక్టు వరద ఉధృతితో పోచంరాల్ వద్ద చిక్కుకున్న 8 మంది యువకులను రక్షించేందుకు ఆర్మీ సిబ్బంది ప్రయత్నాలు చేస్తున్నారు. కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలం లింగంపల్లికి చెందిన యువకులు వినాయకచవితి రోజు విగ్రహాన్ని తీసుకెళ్లేందుకు హవేలీ ఘనపూర్ కు వచ్చారు. తిరిగివెళ్లే క్రమంలో పోచారం ప్రాజెక్టు వరదతో అక్కడి వంతెన తెగిపోయింది. అవతలి ఒడ్డున చిక్కుకున్న వారిని రక్షించేందుకు ఆర్మీ సిబ్బంది సహకారంతో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. శుక్రవారం ఉదయం ఆర్మీ సిబ్బంది అక్కడికి చేరుకుని బోటు సహాయంతో వారిని రక్షించేందుకు శాయశక్తులా ప్రయంత్న చేశారు.కానీ ప్రాజెక్టు నుంచి వచ్చే వరద ఉధృతి ఎక్కువగా ఉండటంతో సాధ్యపడ లేదు.



# ముత్తంగి కృష్ణ వేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం

### ప్రిన్సిపాల్ సిహెచ్ రాజేష్

**ప్రజాపక్షం/ పటాన్‌చెరు :** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం ముత్తంగి గ్రామంలో కృష్ణ వేణి టాలెంట్ స్కూల్ ఆద్వర్యంలో వినాయక నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో ఆనందోత్సవాల మద్య పిల్లలు ఉపాధ్యాయులు , ప్రిన్సిపాల్ జిహెచ్ రాజేష్ పాల్గొన్నారు. పిల్లలు పర్యావరణం పట్ల శ్రద్ధ చూపించి మట్టి క్లేతో వినియకుడి ప్రతిమలు చేసి పూజించి నిమజ్జనం చేయడం జరిగింది. ఈ యొక్క నిమజ్జన కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భూమికోల్పోయిన రైతులకు వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

## బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఎంపి రఘునందన్ రావుకు వినతి



**ప్రజాపక్షం/ కొండాపూర్ :** మండల పరిధిలోని తొగర్పల్లి గ్రామ శివారులో గల 418 సర్వే నెంబర్ లో భూమిని కోల్పోయిన రైతులకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని భారతీయ జనతా పార్టీ మండల పార్టీ తరుపున ఎంపి రఘునందన్ రావు ను కలిసి భాజాపా నాయకులు వినతి పత్రం అందేజేశారు. ఈ సందర్బంగా రఘునందన్ రావు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పి తొగర్పల్లి రైతుల దగ్గర భూమి తీసుకున్నారు. దానికి పరిహారంగా భూమి కోల్పోయిన రైతులకు పరిహారంతో పాటు ఇళ్ల స్థలాలు గురించి వేచి చూస్తున్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం రైతులకు ఇళ్ల స్థలాలు పోజిషన్ చూయించలేదు కాని కొన్ని రోజుల క్రితం వచ్చి కార్పోరేటర్ సంస్థలకు మాత్రం ప్రభుత్వం వెంటనే భూమిని మంజూరు చేసింది. కార్పోరేట్ సంస్థల మీద ఉన్న శ్రద్ద ప్రభుత్వానికి పేద రైతుల పైన లేకుండా పోయిందని అన్నారు. కచ్చితంగా వెంటనే ప్రభుత్వం స్పందించి త్వరలోనే పేద రైతులందరికి ఇళ్ల స్థలాలు ఇచ్చి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, సీనియర్ నాయకులు మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శిశివ నాయకులు కిషన్ యాదవ్ తదితరులు పాల్గోన్నారు.

# అతి త్వరలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం




**ప్రజాపక్షం/పటాన్‌చెరు :** సంగారెడ్డి జిల్లా ,పటాన్ చెరు ప్రజలకు ,కార్మికులకు గుడ్‌న్యూస్ అతిత్వరలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం కానున్నది. ఆసుపత్రి పనులు తుది ధశకు చేరుకున్నవి . లక్ష చదరపు అడుగుల్లో ఆసుపత్రి భవనవ 24 విభాగాల్లో అత్యవసర సేవలు ఓపిడి సేవలు కార్పోరేటర్ ఆసుపత్రులను తలదన్నేలా వసతులు నిర్వహణ పటాన్చెరు నియోజకవర్గానికి తలమానికమని విలేకరులు తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. 300 కోట్ల రూపాయలతో పటాన్చెరు పట్టణంలో నిర్మిస్తున్న సూపర స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం పనుల తుది దశకు చేరుకున్నాయి. శుక్రవారం ఉదయం ఆసుపత్రి అధికారులతో కలసి నిర్మాణ పనులను స్వయంగా ఎమ్మెల్యే పరిశీలించారు. అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఆసుపత్రి లో అందుబాటులో ఉండే వైద్యుల సేవలుః ఆసుపత్రి లో అందుబాటులో జనరల్ సర్జరీ ,జనరల్ మెడిసన్, ఆర్థోపెడిక్, కార్డియాలజీ,ప్లాస్టిక్ సర్జరీ, సీటీ సర్జరీ డెర్మ టాలజీ ,ఫల్మనాలజీ, నెప్రాలజీ, యూరాలజీ, పిడియాట్రిక్ ఉండే వైద్యుల సేవలు అందుబాటులో ఉంటున్నాయి. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్ అసుపత్రి సూపరిండెంట్ చంద్రశేఖర్, టీపడీసీడిఈ రవీందర్‌రెడ్డి ఆసుపత్రి అభివృద్ధి సంఘం సభ్యులు కంకర సీనయ్య కాంగ్రెస్ పార్టీ పట్టణ అద్యక్షులు నరసింహరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నిండుకుండలా చెరువులు

## వినాయక నిమజ్జనాల సమయంలో భక్తులు జాగ్రత

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/మెదక్ :** భారీ వర్షాలు వరదల కారణంగా జిల్లాలో అన్ని చెరువులు నిండుకుండని తలపిస్తున్నాయని, వినాయక నిమజ్జనాల సమయంలో భక్తులు తస్మాత్ జాగ్రత్త అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం భారీ వర్షాలు వరదల కారణంగా కలెక్టర్ చెరువుల పరిస్థితిపై ఆయన మాట్లాడుతూ, మెదక్ జిల్లాలో 2632 చెరువులు భారీ వర్షాల కారణంగా వరద నీటితో పూర్తిగా నిండిపోయి నిండుకుండ లాగా ఉన్నాయన్నారు. 26 చెరువులు కోతకు గురై నాయని ఇతర చెరువులు తూములు, హెడ్ వాల్వ్ దెబ్బతినే ప్రమాదాలు కనబడుతున్నాయన్నారు. వినాయక నిమజ్జన భక్తులు నిమజ్జన సమయంలో తప్పనిసరిగా పోలీస్, రెవెన్యూ మున్సిపాలిటీ , పంచాయితీ అధికారుల సూచనలు సలహాలు తప్పక పాటించాలని కలెక్టర్ సూచించారు.




# 1687 ఎకరాల్లో పంట నష్టం

## సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్‌నారాయణ

**ప్రజాపక్షం/రామాయంపేట :** మండల వ్యాప్తంగా కురిసిన బారీ వర్షాలకు 1687 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్‌నారాయణ తెలిపారు. ఎగువ ప్రాంతం నుండి వస్తున్న వరద ప్రవాహం దాటికి వరి, మొక్కజొన్న, సోయా వంటి పంటలు నీట మునగడం, ఇసుక మేట వేయడం జరిగింది. దెబ్బతిన్న పంటలను వ్యవసాయ శాఖ ద్వారా పరిశీలించడం జరిగిందన్నారు. మండల వాప్తంగా 16 గ్రామాల్లో 1002 మంది రైతులకు చెందిన 1687 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని నివేదికను ఉన్నతాదికారులకు అందజేస్తామని రాజ్‌నారాయణ తెలిపారు. రైతులు ఎవరు అదైర్య పడొద్దని, ఎరువుల వినియోగం పురుగు మందుల పిచికారి కొద్దిరోజుల పాటు వాయిదా వేసుకోవాలని, పొలంలో నిలిచిన నీటిని బయటకు వెళ్లే విదంగా ఏర్పాట్లు చేసుకోవాలని చెరువుల నుండి నీటి ప్రవాహం ఇంకా ఉన్న నేపథ్యంలో అటువైపుగా రైతులు వెల్లకూడదన్నారు. వర్షాలు ఆగిన తర్వాత 19.19.19.13...45 వంటి పోషకాలను పైపాటిగా లీటర్ నీటికి ఐదు నుండి పది గ్రాములు కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ విస్తీర్ణ అధికారి సందీప్ కాత్రియాల, దంతెపల్లి,గ్రామల్లో , సాయిక్రిష్ణ రాయిలాపూర్ గ్రామాల్లో పంటనష్టం వివరాలు సేకరించి దెబ్బతిన్న పంటలను పరిశీలించినట్లు ఆయన తెలిపారు.

# వరద బాధితులకు బియ్యం, నగదు పంపిణీ

**ప్రజాపోం/రామాయంపేట :** గత రెండు రోజులుగా కురిసిన బారీ వర్షాలకు ఇళ్లల్లోకి నీరు రావడంతో నిత్యవసర సరుకులు పూర్తిగా తడిసి ముద్దవడంతో అట్టి బాదిత కుటుంబాలను సంఘ సేవకుడు వెంకుగారి రాజిరెడ్డి బియ్యంతో పాటు ఆర్థిక సహాయం అందజేశాడు. మండల పరిదిలోని ఆర్.వెంకటాపూర్ గ్రామంలో నీట మునిగి నష్టపోయిన బాదితులకు అదే గ్రామానికి చెందిన రాజిరెడ్డి కుటుంబానికి 25కిలోల బియ్యం, వెయ్యినగదును అందజేశారు. వరద బాదితులు పడుతున్న కష్టాలను గుర్తించిన ఆయన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల చేతుల మీదుగా ఈపంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈసందర్బంగా టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డిజీ శ్రీనివాస శర్మ, ప్రెస్‌క్లబ్ అద్యక్షులు బసన్నపల్లి మల్లేశంలు మాట్లాడుతూ విపత్కర పరిస్థితుల్లో బాదితులకు సాయం చేసిన రాజిరెడ్డిని వారు అభినందించారు. ఈకార్యక్రమంలో జిల్లా కోశాదికారి వూడెం దేవరాజ్, సీనియర్ నాయకులు మద్దెల సత్యనారాయ, ప్రదాన కార్యదర్శి పటేరి రాము, బల్ల యాదగిరి, రామచంద్రారెడ్డి, సర్దార్, రాజాకిషన్, సురేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

